8693

శ్రీరస్తు.

శ్రీ చెన్నకేశవ పరబ్రహ్మణే నమః.

నానాదేశ కవీశ్వర పద్యరత్నావళి.

ఇయ్యది,

గద్వాల సంస్థానాధీశ్వరులగు,

శ్రీమంతి మహారాజ రాజశ్రీ మహారాణీ

శ్రీ శ్రీ శ్రీ ఆదిలక్ష్మీదేవమ్మగారి

యాజ్ఞానుసారము



శ్రీ లక్ష్మీముద్రాక్షరశాలయందు,

ముద్రింపించి

ప్రచురింపఁబడెను.

గద్వాల.

శ్రీరస్తు.

శ్రీ చెన్న కేశవ ప్రసన్న.



దివాకర్ల తిరుపతిశాస్త్రి.
చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి. } శతావధానులు. గోదావరీ మండలము.

గద్వాల సంస్థానాధీశ్వరులగు,
శ్రీమంత మహారాజరాజశ్రీ కీ॥ శే॥
రాజా రామభూపాలరావు బహద్దరుగారు,
శ్రీ శ్రీ శ్రీ చెన్న కేశవస్వామికి సమర్పించిన
రజత ద్వారమును గురించి చెప్పిన పద్యములు.

———x———

కం॥ శ్రీరామభూమిపాలుఁడు
పారగుణుఁడు రాజకార్య దక్షుండు మహో
రారాజితముగ రజత
ద్వారము నేయించెఁ గేశవాలయమునకున్ హర్షిన్ ॥ 1 ॥

సీ॥ తనకీర్తి కెనగాక మొనసివచ్చినయట్లు
రజత పర్వతకాంతి రాశియొప్ప
తన పవిత్రతకోడి మొనసి సేవయొనర్ప
గంగామహాదేవి కాంతియొప్ప
తనదు శీతలభావమునకోడి పడియున్న
చంద్రికాకాంతి ప్రసారమొప్ప
తనదానమహిమ కెంతయునోడి వెలసిన
బారి దీంద్రుడు నభ్రరుచిరమొప్ప
గీ॥ అనగ గద్వాల కేశవ ద్వారసీమ
రామభూపాలరాయుండు రజతమయము
గా రచింపగజేసి కైంకర్య విధిని
శాసనము జేయజేసిన ద్వారమొప్పు ॥ 2 ॥

(శ్రీ కేశవస్వామిపై రచించిన పద్యములు.)

శా॥ నేరంబేమియులేని నీయనుగు తండ్రిన్ కార్తవీర్యుండు ని
ష్కారుణ్యమ్మున జంప వాని హతునింగాజేసి భూలోకము
న్నిరాజన్యముజేసి విప్రులకు క్షోణీదానము జేయవే
శ్రీరామక్షితిపాలసేవితపదా శ్రీశా! మహాకేశవా! ॥ 3 ॥

శా॥ సారంబైన హలంబుచే నసర కృష్ణస్వామి నీతోడుగా
సూరాపత్య నదీతటంబునను బల్ చోద్యంబుగా నాలపిం

పాటకామేపుచు చూచు వారలకు నింపాలీల వర్తింపవే
శ్రీరామ క్షితిపాలసేవితపదా శ్రీశా! మహాకేశవా! ॥ 4 ॥

శా॥ కారుణ్యంబున గొద్దులకా మనుపవే క్రూరా ముందులేకీస్వసీ
కేరాహిత్యము జెప్పుకొంచును సుభదేశుండవై లీలకో
న్యాయరాశి ప్రతటంబు నంమన జగన్నాథుండవై యుండవే
శ్రీరామ క్షితిపాలసేవితపదా శ్రీశా! మహాకేశవా! ॥ 5 ॥

(మ॥రా॥ శ్రీ॥ శ్రీ॥ రాజా రామభూపాలరావు బహద్దరు
గారిమీాది పద్యములు.)

సీ॥ విద్వాంసుడనుమాట విన్నంతమాత్రన
మనమున నానంద ఘనతజెందు
చెందియాతడు దన్ను జేరనెప్పుడు వచ్చె
నో యటంచును మది నూరుచుండు
నుండి యాతండూరు దండకేతెంచిన
విల్చుచుంచును ప్రధానికిని జెప్ప
చెప్పియాతడు దన్ను జేరవచ్చిన యప్ప
టని నెంతయును సత్కృతుని జేయు
గీ॥ ననుచు నీకీర్తి విని యిటకరుగు దెంచి
నాగమో రామభూపాల పేరువినుము
తిరుపతి యాతండు వేంకటేశ్వరుడ నేను
వెరసి తిరుపతి వేంకటేశ్వరుల మేము ॥ 6 ॥

సీ॥ కోటివచ్చెడి రాజ కోటీర మణియైన
నిటువంటి సత్కీర్తి నెగడగలదె
పది కోట్లువచ్చెడి పార్థివోత్తముఁడైన
నిటువంటి ప్రఖ్యాతి నెగడగలదె
నూరుకోటులు వచ్చు భూరమణుండైన
నిటువంటి విఖ్యాతి నెగడగలదె
వేయి కోటులువచ్చు పృథివీశ్వరుండైన
నిటువంటి యశమున నెగడగలదె

గీ॥ భళిభళీయంచు నుతిసేయుపండితప్ర
కాండ వచనంబులెల్ల తార్కాణమయ్యె
భావుకుండైన నీదాన పటిమజూడ
దళిత పండితలోప గద్వాల భూప! ॥ 7 ॥

సీ॥ బ్రహ్మదేవుడు వ్రాయు వ్రాతలైనను గాని
తరుచుగా నప్డప్పు తిరిగిపోవు
హరుడొసంగిన యట్టివరములైనను గాని
తరుచుగా నప్డప్పు తిరిగిపోవు
ఫల్గునుండొనరించు ప్రతినలైననుగాని
తరుచుగా నప్డప్పు తిరిగిపోవు
సత్యవీశ్వరుల వాక్సరణులైననుగాని
తరుచుగా నప్డప్పు తిరిగిపోవు

గీ॥ రామభూపాలరాయ, భూస్వామికరుల
కలిమి నొసరించు వార్షికములకు తిరుగు
లేదనుచుఁ జెప్పగావచ్చు లేచియెంత
మందిగల సభ్యులైన నిష్పందరీతి ॥ 8 ॥

(శ్రీ హనుమానసమయమందు చెప్పిన పద్యములు.)

—(•)—

శా॥ ఎంతో పూర్వ నృపాలకుల్ గలరు వారెంతేసి రాజ్యమ్ముల
త్యంత ప్రాభవరీతి జేసినను విద్వత్ప్రతుపాతంబు లిం
తింతల్ గల్గిన వింతగాదె యిది మీరే మీకు సాటెన్నగా
సంతోషించె మనమ్ము రామనృపతీ సత్యప్రభావాకృతీ॥ 9

శా॥ దూరమ్మందున నుంటిమంచు మనమందున్ బాధగా బోకుమీ
శ్రీరామ క్షితిపాల సన్నిధి కవిశ్రీనాథులన్ జూచు నా
యారీతిన్ మము జూడ గోరెదము నిత్యమ్మున్ కటాక్షాళిచేన్
దూరమ్మందున దగ్గరందు గలదే దూరంబె ముఖ్యాంబుగన్॥

ఉ॥ పెద్దనవచ్చె మున్ను పృథివీపతి రక్షను కృష్ణరాయులం
జద్దయు గండపెండెరము సత్కృప తొల్లను మెచ్చు మీరలున్
బెద్దయు మమ్ము నగ్రిమ విధమ్మున బ్రోచి రసంగినాడుగా
ముద్దుకవాని నుండ్రి [illegible] ఖ్యాతిగాంచెదను కాలమందు నే॥ 11

చ॥ సలలితకీర్తి రామనృపచంద్ర దయామతి మాకు నిప్పుడున్
సెలవు నొసంగినారు కద చయ్యన దేశము జేరి మాఘమా
సలలిత పూర్ణిమన్ జపము సల్పుచు వచ్చి నిశోదవేళ్ల మి
మ్ములగనుఁ ట్టిబల్ సుకృతమున్ గొని వచ్చెద మయ్య క్రమ్మఱన్

ఆ॥వె॥ ఎట్టిదానికైన నిలపోన వెలజెప్ప
వచ్చుగాని కవుల పద్యములకు
ప్రభు కటాక్షమునకు బరికింప వెలలేదు
గాన రామభూప కరుణనిమ్ము ॥ 13 ॥

ఉ॥ ఈసని నేవచింతురు కవీశ్వరు లష్టవధానమంచు మా
నైపున దాక్షిణాత్యులిది నాకొనుచుంద్రు శతావధానమం
చేపుదలిర్ప నూర్వురకు నెంతయు సత్వరమొప్ప జెప్పగా
దాసలుకల్ వలెన్ శతవధానమటంచును రామభూవరా॥

సీ॥ అలజయంతునిబోలి యానంద మొనగూర్పు
కొమరుండు దగ్గర కొలువుదీర్ప
అమరసంఘముబోలి యలరారు బాంధవ
ప్రకరమ్ము ప్రక్కల ప్రబలుచుండ
దేవమంత్రిని బోలగా వచ్చు పండిత
ప్రవరు లగ్రస్థలి బరిఢవిల్ల

ఉద్యోగకృతుల నేర్పొప్పెడి యుద్యోగు
లచ్చటచ్చట చెలువారుచుండ
గీ॥ నిండు పేరోలగమ్ముగనుండి శతవ
ధాన కృతిఁజూచి యానందమూను నిన్ను
గనుగొనుటకన్న నొందు భాగ్యమ్ముకలదె
పండిత విధేయ రామభూపాల రాయ ॥ 15 ॥

సీ॥ కవనమ్ముసెప్ప సత్కవులందరును మెచ్చి
యద్భుతానందంబు నందవలయు
వ్యస్తాక్షరిని జెప్ప వసుపు నిదియేమి
యక్కజంబని శంక నందవలయు
లౌకికాలాపమ్ము లూకొనివచియింప
నద్దిరేయని మోదమందవలయు
ఆశాశవు పురాణ మల్లిన నిదియేమి
వైచిత్ర్యమని తెలలూచవలయు
గీ॥ లెక్కిన ప్రశంసలకును మోదంబువిస్త
రింపగావలె నట్లొనరించి సభ ము
దంబుగనఁజేతు మస్తావధాన కృతుల
నలిత పండితలోప గద్వాల భూప ॥ 16 ॥

మ॥ గముళై పండితులెల్ల వహ్వారెయనంగానత్కవుల్ మెచ్చ ఓ
ర్గమదుర్గా కరుణాకటాక్ష విసరపాప్తాసుధాటుల్ వి శే



షమొలర్పంగ శతావధానకవితా సామ్రాజ్య పట్టాభిషే
కముఁబొందంగను మాకుదక్కఁగలదే గద్వాల భూపాలకా॥

మ॥ ఒకనూరేయునవేమిలెక్క వినుమో హోరామభూపాలవ
ర్య కదుంధాటిని వేయిమందికయినన్ రమ్యస్థితుల్ మీరనా
శుకవిత్వంబు బొనరింపనేరుతుము శ్రీశూలిప్రియామానసీ
యకటాక్షమ్మున తగ్గకాలమును మాకర్పించి కూర్చున్నదో

———:0:———

గాడేపల్లి వీరరాఘవశాస్త్రి శతావధాని.

(వీరిచే శ్రీచెన్న కేశవస్వామిపై రచింపఁబడిన పద్యములు.)

తే॥ సర్వ సంసేవ్య! కేశవ ♦ సాగ్రభామ
నీకృపారస మహిమ జ ♦ నించి యున్న
శ్రీకరాకారు గద్వాల ♦ రాకుమారు
నాయు రారోగ్యములుగూర్చు ♦ మభినుతింతు॥ 19॥

ఉ॥ సరసగుణాభిరామ్యుఁడయి ♦ సర్వవిధమ్ముల వన్నె గన్నమా
దొరను దొలంగఁజేసి పరి ♦ తోషము రూపరఁజేసి తిప్పఁడీ
దొరనిదివాఁడు వైభవము ♦ తోఁదులదూఁగఁగఁజేసినావునీ
కరుణకుఁబాధమేమి; కవి ♦ కల్పమహీరుహా! చెన్నకేశవా॥

(మ॥ రా॥ శ్రీ॥ రాజా సోమేశ్వరరావుగారు.)

తే॥ ఆయురారోగ్య భాగ్యంబు ♦ లలవరించి
పేర్మి దళుకొత్తు దమబాహు ♦ పీఠమందు
రాణ దిలకించు గద్వాల ♦ రాజ్యలక్ష్మి
యధివసించుత సోమేశ్వ రా ♦ వనీంద్ర! ॥ 21 ॥

మ॥ వరలక్ష్మాంబను బెండ్లియాడి ఘన గ♦ ద్వాలాఖ్య రాజ్యేందిరా
కరపంకేజమునంటి దివ్యకవితా ♦ కన్యా మణిశ్రేణితో
సరసోక్తుల్ పచరించి కేళివదయా ♦ సామ్రాజ్యముం గాంచు నీ
సరణిన్ గాంచి సంతసంబెసఁగురా ♦ జా! సోమభూపాలకా!॥

మ॥ తమకున్ మామమదీయ నేలయగు సీ♦ తారామభూజాని స్వ
ర్గముఁ జేరం జవిలేక యుండమక నే♦ గానైతి మీ మేటి వం
శమునందాతఁడె రామకృష్ణుఁడిపుడై ♦ జన్మించినాఁడంచు వ
చ్చి ముదంబందితి నిచ్చలింగొను శుభా♦ శీర్వాదమో భూమిపా!
(చిన్నదొరవారు.)

శా॥ తాతై భూప్రజనేలు ముష్టిపలి సీ ♦ తారామభూనేత దాఁ
జేతోమోదము బొంది దేవనగరీ ♦ సింహాసనం బెక్క సం
ప్రీతిన్ దద్రిపుఁదల్లికవ్వకునుమీ ♦ పిన్నమ్మకున్ మాకు ని
ఖ్యాతిన్ గూర్చుచు భూప్రజన్ మనుచుమ ♦ ధన్యా రామ
కృష్ణాధిపా! ॥ 24 ॥)

సీ॥ శ్రీలక్ష్మమాంబకుఁ ♦ జేదోడు వాదోడు
నేను నేననుచు జ ♦ న్మించువిధము
చిన్ని కాల్బంటుఁడవునై ♦ చేత ఖడ్గముఁదాల్చి
సింహాసనమున వ ♦ సించువిధము
శ్రీకేశవుని రథ ♦ సేవఁ జిన్నమ్మతో
నుల్లాసమునఁ బూలు ♦ చల్లువిధము
పండిత కవిమణుల్ ♦ పద్దెముల్ వినుపింపఁ
జెవియొగ్గి విని కటా ♦ క్షించువిధము
తే॥ వింటిఁ గనుఁగొంటి నెంతయో ♦ వేడ్కఁ గంటిఁ
గేశవుం డభివృద్ధి కం ♦ గీకరించెఁ
జేయు మీఁక రాజ్యమును చిరం ♦ జీవివగుచు
నధిక గుణసాంద్ర! రామకృ ♦ ష్ణావనీంద్ర! ॥ 25 ॥

క॥ సీతారాముఁ డమాయకుఁ
డాతిరున నేలఁ గలిఁబ్ర ♦ యాసమనుచునో
భూతలిని రామకృష్ణ
ఖ్యాతిని జన్మించినాఁడ వ ♦ య్యా! కుఱ్ఱా! ॥ 26 ॥

క॥ నటకుఁడు తెరలో దూరఁబడి
తటుకున వేరొక్కరూపు ♦ దాల్చినకరణిన్
జటుశక్తి రామకృష్ణో
త్కటనామము దాల్చినావు ♦ గద్వాల నృపా! ॥27॥

11

(శ్రీమతి శ్రీ లక్ష్మమ్మగారు.)

సీ॥ తంత్రీగాఁరైన సీ ♦ తారామ భూనేత
లంఘించి స్వర్గ మ ♦ లంకరింపఁ
గని విసరాని దు ♦ ర్గ్రహాచారమునఁ జిక్కి
కన్నిళ్ళతోఁ దల్లి ♦ కళవళింప
దాసానుదాసు ల ♦ త్తటి ఘోరశత్రులై
పరువు మర్యాద లా ♦ ర్పఁగఁ దలంప
నదను గుర్తెఱిఁగి పై ♦ యధికారి వర్గంబు
లత్రొత్తి రాష్ట్ర బు ♦ నాక్రమింప

తే॥ ఘోర నరకముగానున్న ♦ కొలువులోన
సాహసంబునఁ గూర్చుండి ♦ జళుకులేక
ధీమతి రాజ్యరమను సా ♦ ధించినావు
లక్ష్ముళిగవ్య బింబ!శ్రీ ♦ లక్ష్మమాంబ ॥ 28 ॥

సీ॥ అప్పుడే చెప్పితి ♦ నమ్మరో సోమరి
తనమున కిది గాదు ♦ తరుణ మనుచు
ఆనాడెఁ పల్కితి ♦ నేను గన్నియ॥పసి
గొప్ప ధైర్యము విడఁ ♦ గూడ దనుచు
అని యుంటి నవ్వేళ ♦ ఘనమద ద్విపముల
సింహకిశోరమే ♦ చీల్చు ననుచు

నడిపితి నచటనే ♦ నూతన రాజ్యాంగ
శక్కట తమభుజమెక్కననుచు
గీ॥ నీవు నామాట కొరకు పొల్లు ♦ పోవనీక
వీరలక్ష్మిని సాధించి ♦ విఱ్ఱవీఁగఁ
గాంచఁ గల్గితిఁ గన్నుల ♦ కఱవుదీఱ
లక్ష శశిదివ్యబింబ శ్రీ ♦ లక్ష్మమాంబ! ॥29॥

క॥ అక్కయ్య కడుపు చల్లఁగ
నొక్కతనయుఁ గాంచి తల్లి ♦ కుపహారముగా
మక్కువ భూప్రజ కొసఁగెను
చిక్కిన యువరాజమాట ♦ శ్రీలక్ష్మమ్మా! ॥ 30 ॥

(శ్రీ మ తి మ హా రా ణి ఆ ది ల క్ష్మి దే వ మ్మ గా రు)

మ॥ పదరావట్టియనేకకష్టములుసం ♦ ప్రాప్తించినన్ సైరించుచున్
దడబాటన్నది లేక చిత్తమున నీ ♦ తారామునిన్ నిల్పి యె
వ్వఁడు దీక్షన్ వహియించి యమ్ములకుఁ ♦ కక్కుల్ దీర్చె నీ ప్రాణనా
థుఁ డెనీగద్దియ చేరువన్ నిలిచె సం ♦ తోషంబు రాజ్ఞామణీ! ॥

సీ॥ పెరిమపూర్వకముగఁ ♦ బెండ్లియాడిన మహా
రాజాగడించి స్వ ♦ ర్గమునకరుగఁ
దిని బ్రతుకుచు నున్న ♦ ఘను లతిశత్రులై

పేధ పిన్నలఁ జలి ♦ విడిచి తిరుగఁ
దాఋమహాత్మ్య వ్యవ ♦ హారముల్ సుతిపించి
సంస్థాన ధర్మములల్ ♦ సంచరింప
మంచిచెడ్డలు విచా ♦ రించు పైవారలు
సన్న సన్నలఁ దమ ♦ కన్ను దెరవ
తే॥ గొప్ప ధైర్యంబుతో రాతి ♦ గుండె గలిగి
దివ్యమగు రాజ్యలక్ష్మి సా ♦ ధించినావు
ఆదిలక్ష్మివి నీవన్న ♦ యట్టిమాట
సార్థకముఁ జేసినావు ని ♦ జంబు తల్లి ॥ ౩౨ ॥

సీ॥ ప్రియసోదరుం డగు ♦ భీమిరెడ్డి [illegible] దమ
బావగా రరిగిన ♦ బో[illegible] బట్టి
రాజసోదరులు పీ ♦ ఠప్రతాపు[illegible] యూర్
చింతిలఁ జివికి ని ♦ [illegible] మాని
శ్రీకేశవుం డట్టి ♦ చెడుకాల [illegible] ప్రదిన్న
మార్గంబు వెదకుచు ♦ మౌన మూని
రాజబంధు శ్రేణి ♦ క్రమ మి[illegible] జైతె [illegible]ని
తివాతిహాపడుచు ని ♦ [illegible]హాతఁ దాల్చి
తే॥ యడలువేళన రామరామా ♦ యటన్న
ప్రాణనాథుని నామమం ♦ త్ర [illegible]దీక్ష
దిటవుగొని రాజ్యలక్ష్మి సా ♦ ధించినావు
శ్రితవిబుధ కల్పవల్లి రా ♦ జ్ఞీమ తల్లి ॥ ౩౩ ॥

—◆తిరుపతి వేఙ్కటేశ్వర కవుల ప్రియ శిష్యులు.◆—
(మహారాజా సీతారాంభూపాలుగారి మీద చెప్పిన శ్లోకములు)

శ్లో॥ సీతారామ మహీశ తావకగుణాన్ శ్రుత్వా మదీయే పుర శ్రోత్రే తృప్తి మవాప్తు సతతరాం నేత్రే పున స్త్వాం ప్రభో। ద్రష్టుం పంకజలోచనం నృపమణిం దానేన కర్ణోపమం సత్యేనానుదితారి తుల్యమనకృ ద్వాంఛాం సమాకుర్వతీ ॥34॥

శ్లో॥ సీతారామ నరేశ పండితకవి శ్రేణీ సరోజార్యమో। వ్యష్టావాక్యనమాంస వాచమనకృ ద్బా ప్రభుం త్వాం సదా। నానారూపచామరమండలీ సురవరుం సింహాసనే సుస్థితం! సర్వే తావక బాంధవాశ్చ నితరా తోషంభజంతామరం ॥ 35 ॥

శ్లో॥ ఆనందే నయుతా స్సురాః ప్రతిదినం చంద్రస్య సర్వాః కళా భుంజంతీతి మ్మహావదంతి భువనే మర్త్యాస్సమస్తాఅపి। సీతారామమహీశ తావకయశశ్చిత్రా న్నిశానాయకస్సన్ స్నేహం భువనే వృథేతి కృశతా మాప్నోతి నిత్యం క్రమాత్॥ ॥ 36 ॥

శ్లో॥ నానా రాజ సభాసుభూసురవరై ర్గేయప్రకీర్తింసదా। నానాదీనజనావనే కృతమతిం రూపేనివారోపమం। నానాభూషణ దీప్యమానకరం కంజాతపత్రేక్షణం సర్వదా। సీతారామమహీపతింత్వ్య నృమణిం త్వాం పాతు శ్రీకేశవః ॥ 37 ॥

కే - యూహమునకవి

శ్రీమంతమహారాణి ఆదిలక్ష్మీదేవమ్మగారిమీద

(చెప్పిన పద్యములు.)

చ॥ ప్రతి యుగమందు భక్తజనవర్గము బ్రోవగనైకరూపసం ।
గతుడగు భార్గవీవిభుడు గల్గిన కష్టములెల్ల మాన్పి మి ।
మ్మతికృపబ్రోచువాంఛితములన్నియు జేకురునింతలోన నీ ।
మతినెపుడేని ధర్మమును మానకయుండుముదానగాదె సం ।
తతమిలగీర్తికాములయి తక్కులజాల్ దనరారుటెల్ల నీ ।
వసులిత నెల్లధర్మముల నాయకుటందున నీకుచిక్క మీ ।
క్షితినుపదేశ మొక్కగనుజేయగ శక్తుడమాను మాతవా ।
సతమున ప్రీతిచే నిట్టుగల్గి మూటను బల్కినాడ నా ।
స్థితినిక కొంతదెల్పెద నుదీర్ణనయుక్ వినుమమ్మ లాతులు ।
ద్ధతులయి సుద్గ్రహంబుగొనతత్పరతన్ మము నేచుచున్న నే ।
గతినిక నెన్నినాళ్లు వ్యథగా కలహింపును మింతెకాక మ ।
ద్గతులము వృత్తులన్నియు నఖండముగా రుణమిచ్చి యట్టి మా ।
నితుల కొసంగనయ్యె నట నిక్కముగా దినచర్య సాగుటే ।
యతికఠినంబునయ్యె నిటులౌటనయుక్ భవదీయసత్కృపా ।
పతనము లేమిచేతనె విపత్తులనెల్ల దొలంగజేసి మ ।
న్మతిసవిధంబు జేర్చియు ననయంబు ప్రబోధమునీదుకీర్తుల్ ।
సతతము వెలుంగుమేము పరసద్మములందున నుండు టెట్లకో ।
చతురత తోడ మద్గతిని సర్వము దెల్పితి నిందు దోషముల్ ।
మతిగల వైపరీత్యమును మన్ననజేయు మటంచు వేడితిన్ ॥

16

కవిసింహ బిరుదాంకితుఁడగు బి- శ్రీ॥ పోకూరికాశీపతిగారిచే

శ్రీమంత మహారాణీ ఆదిలక్ష్మీదేవమ్మగారి పట్టాభిషేక మహోత్సవకాలమందు రచియింపఁబడిన పద్యములు.

గీ॥ శ్రీకరుఁడు సర్వభక్త ♦ శీకరుండు
శ్రితజనావనుఁ డామ్యుఁడ ♦ చ్యుతుఁడు ఘనుఁడు
కేశవస్వామి మిమ్ముఁ గ ♦ టాక్షించుఁగాక
ఆదిలక్ష్మి మహారాణి ♦ యనఘవాణి ॥ 39 ॥

మ॥ తగ దానంబులొసర్చుచుండునెడ ♦ నౌదార్యంబుచేనేరి క్షి
తిగరాజంబుల నిచ్చునోయని శివా ♦ నాథుండు రౌప్యాద్రికిన్
దగడాపుం డమరాచలంబుపకు న ♦ శ్రాంతంబుఁ గాపుంద్రుసీ
వగుదాతృత్వము నెన్నఁగాఁదరమె ♦ గద్వాలావనీపాలినీ॥ 40॥

మ॥ గిరుశాలో శరత్కాశమూర్తి మంత్రిములు గిటి దు ♦ ప్కీర్తిన్
బరివర్తించు ది)
క్కరులో దుర్మద సంగతంబులని యా ♦ క్ష్మాదేవి నిన్ జేరి భా
సురమౌ లీలభరించి యేలుమనుచున్ ♦ స్తోత్రంబులన్ జేయుటన్
ధరణీపాలన మూనితే మొ సుచరి ♦ తా యాదిలక్ష్మీశ్వరీ.॥

శా॥ శ్రీ శ్రీ ప్రాజ్ఞేశుఁ జూపమే ఘపుడు నీ ♦ లీలన్ ధరిత్రీస్థలిన్
గాఢోత్సాహముస సేలురాజులను ని ♦ క్కంబెందుఁ గాగాన మ
హ్యాకే సీమయ శంబు నినిరుపమ ♦ త్యాగంబు నీ యూర్వుని
ధీరాచారము లెన్న నాతరమె నా ♦ ధీశ యాదలక్ష్మీశ్వరీ॥42

మ॥ అలవాగీశ్వరుఁ డస్మదీశునకు ♦ దాయుష్యముల్ గూర్చిభూ
తలమందున్ స్థిరయించె నట్టులనె యూ ♦ దాక్షాయణీనాథుఁడున్
విలయంబున్ బోకరించె మాధవుఁడు శ్రీ ♦ నిన్ జైత్రకున్ దీసి సే
వలు జేయన్నియమించె నా కదిరి యా ♦ వ్యాకేని కీమాన్యగాఁ
గలరే వీరలు మువ్వురే పతివియో ♦ గంబూంచిరంచున్ మదిన్
జలమున్ బూనియు వారలన్ మరలనే ♦ జాయావియోగంబుచే
వలవంతన్ గొనఁజేయకున్న నౌకనో ♦ న్యాయంబు భావించివా
గ్లలన్ బుక్కట లోకమాతను నిజా ♦ గారంబునన్ జండికన్
దలఁకన్ ఖండమునందు దాచుకొని గ ♦ ద్వాలావనీ పాలనం
బలరన్ జేయుచు నుండుగాక యటు వి ♦ ద్యాప్రౌఢియున్ గ (ల్మియున్)
విలసచ్ఛక్తియు నీకెటుల్ గలుగుఁ దే ♦ వీ! యాదలక్ష్మీశ్వరీ ॥

గాడేపల్లి వీరరాఘవశాస్త్రి శతావధాని.

మ॥ తిలకింపన్ గన కానుపేయములగ కార్తిన్ బాహ్య గద్వాలరా।
జులలో సంతతి కన్యకాద్వయమునే శ్రీ శుభార్జించెనా ।

లలితాకారుని నల్వదేవుల్లైనట్లు లక్షించు భాగ్యమ్ము మా ।
తలవ్రాతయట్లు బరువాయెనా తమకు సీతారామ కల్పద్రుమా॥

మ॥ మురిపెంబుల్ వరలించియాతొడన సంప్రాప్తానురాగంబుతో
వరలక్ష్మింబిలనుంచి పెండ్లియని సంభావించి జామాతతో
సరసోక్తుల్ పచరించి వేడుకలతో సాగించు భాగ్యంబు మా
ధరణీపాలుర కియ్య భారమొకొ సీతారామ కల్పద్రుమా ॥45॥

మ॥ కడుసాగన్ గనిపట్టి బిడ్డలక్రియన్ గాపాడి సోదర్యులన్
పడుబాటుల్ వెలయింపకేమనిచి దివ్యవ్యాంధవంబబ్బ మా
జడగల్ మామలతోడనన్ మురిసెమున్ ప్రేమంబు సీరీతిగా
తడబాటున్ ఘటియించితేమనుదు సీతారామ కల్పద్రుమా ॥
॥ 46 ॥

మ॥ సరియే మంచియొ చెడ్డయో జరిగె చెర్చాపూర్తి లింకేల నీ
చరణాంభోజము లాశ్రయించి ప్రజలన్ జల్లంగ చేపట్టుమా
దొరసానిన్ సుకుమారి కామునుల సంతోషాంబుధిన్ దేల్చి యీ
ధరణీరాజ్యమొసంగగా మనివి సీతారామ కల్పద్రుమా ॥
॥ 47 ॥

మ॥ రసవిష్యందనపద్య గద్యలకు పూజాహారికాద్యాదిశా
స్త్రసమస్త పరిపూర్ణ పద్ధతుల వాదాలా దియాలోపలన్
రసికాగ్రేసరులైన మాదొరల తీర్మానంబు లాసత్కవి
త్వసభాభోగములెల్ల తెల్లిచవె సీతారామ కల్పద్రుమా ॥48॥

మ॥ అల నేకంబులు శాస్త్రవాదములు గానా మోదముల్ వారకాం
తల నాట్యాభినయప్రసంగములు తత్తద్విద్వ దగ్రేసరా
వళితో కార్తిక మాఘపూర్ణిమల విద్వద్దర్దువాల్ సల్పిభా
స్థల రంగంబుల కంకనేమిగతి సీతారామ కల్పద్రుమా ॥
॥ 49 ॥

మ॥ మతభేదంబులు చెర్చసేయకయె సంభావించి తత్తత్కళా
మతి సున్ముఖ్యుల గొల్చునాదునిచి సామాన్యంబుగానుండియుఁ
ప్రతివీరుల్ వెరగంద నద్భుత భయప్రాచుర్యమీ రాజులు సం
తత గద్వాల సదస్య మెన్నటికి సీతారామ కల్పద్రుమా ॥
॥ 50 ॥

మ॥ కలనైనన్ దమపాదముల్ విడువకే గైమోడ్పులర్పించి సా
గిలి రక్షింపవి దేమిరా రఘువరా కీర్తించుచున్నానురా
పలుదైవంబుల నమ్మరాయనుచు సంప్రార్థించు మమ్మిన్ని బా
ధలలోనుంచుట న్యాయమేనటర సీతారామ కల్పద్రుమా ॥
॥ 51 ॥

మ॥ తనువున్ ప్రాణము విత్తమున్ సుఖము సీతారాములే నింక నం
దన బాంధవ్య ముఖాఖిలప్రతిభ సీతారాములే జ్ఞాన సా
ధన దేహాంతర సంతతిస్థితియు సీతారాములే నిట్టిచిం
తనమీ కిచ్చుచు భేదమెందులకు సీతారామ కల్పద్రుమా ॥
॥ 52 ॥

మ॥ నినుయజ్ఞార్థము వేడలేదు పగవాసిన్ దున్నప్రార్థింపలే
దని మిత్తంబుగజచ్చు బాలకులకై యర్థింప లేదెప్పుడున్

మునిశార్దూలుల కందరాని త్రిజగన్మోహ ప్రపంచైన నీ
తను సాన్నిధ్యమొసంగు చాలునిక సీతారామ కల్పద్రుమమా ॥
॥ 53 ॥

మ॥ చెనటుల్ దుష్టను లెల్లకాలములలోఁ జీవించుచున్నారు గం
జిపలేకుండిన యున్న పేదలు చిరంజీవుల్ గదా సద్గువాల్
జననాథుణ్ బహుసాధుసంతరణ దీక్షాదక్షునాయుష్య మిం
త నికృష్టంబుగఁ జేసితేమనుదు సీతారామ కల్పద్రుమమా ॥
॥ 54 ॥

మ॥ దయమాత్రంబిసుమంత మున్నిపలి సీతారామభూపాని నా
పయిః నేర్పాటుగనుంచె నయ్యనఘుడే పట్టంపుదేవేర్గనై
జయపెట్టణ భువినేలు నీమదని పోత్సాహంబు నేర్తిగా
ప్రియమారణ ఘటియించుచుట్టులు కృపాబ్ధీ వేగశాసించుమా ॥
॥ 55 ॥

సీ॥ సామ్రాజ్యమును కవి సామ్రాజ్యమునుగూడ
బెంపొందజేయు పట్టంపుదేవి
మీకీర్తి సిల్పి లోకైక విఖ్యాతితో
నెసగు జామాత సోమేశ్వరుంను
తమ మనోభీష్టంబు దౌహిత్రు నందించె
లలితాంగి యగు వర లక్ష్మమాంబ
కమనీయ సింహాసనమున నీపోలిక
నున్నన గూర్చుండె చిన్నికూతు

సీ॥ అనవరత కవిగాయక వినయవాక్య
వినుతిసత్సుధ దిశల ఘూర్ణిల్లుచుండె
కేశవుని కూర్మి పేరి రక్షించగలదు
దేవపురిచిత్త శాంతి వర్ధిల్లునృపతి ॥ ॥ 56 ॥

ఉ॥ ఔరస సంతతిన్ బడయునంతటి భాగ్యములేని గద్వాలో
ద్ధారుణి నాథులందు నొకదారిగ సంతతి భాగ్యమియ్యగా
నేరిచినావు నీవు తమనెయ్యపు కూతురు వీరమాతయై
కోరె సుపుత్రుగాంచినది గొప్ప యదృష్టముగాదె తల్లిరో ॥57॥

—•మే డ వ రం రం గ నా థ శా స్త్రి•—

సీ॥ శ్రీరమా కుచలస త్సింధూర సంభాసి
సుందర భుజమధ్య శోభితంబు
కమనీయ నవరత్న కలిత జాంబూనద
సురుచిరాంగద బాహు శోభితుండు
నిరుపమ వార్షిక నీలాంబుదశ్యామ
విలసిత మంగళ విగ్రహుండు
కమనీయ తరతటిత్కాంతి విభ్రాంతిత
తపనీయ చారు పీతాంబరుండు
గీ॥ మహిత గద్వాల పురవర మందిరుండు
చెన్న కేశవు డతులిత శ్రీలాసంగి

దయను రక్షించు నాచంద్ర తారకముగ
ఆదిలక్ష్మాంబ కధిక దీర్ఘాయు[illegible] ॥ ॥ 58 ॥

సీ॥ చెలిమిమై సుజనుల చేపట్టిమొ[illegible]లేని
భూము లిచ్చి[illegible] పూర్ణమతికి
అన్న వస్త్రములేక నలిగేరు యాచక
తతిని రక్షించిన ధర్మవతికి
పేదవాదలు వచ్చి పెండ్లికై యాచింప
ధనమొసంగిన మహాదార్యవతికి
తల్లితండ్రులు లేని తనయుల చేపట్టి
నిర్వహించిన దయా నిధికిని
గీ॥ బహు దినమ్ములనుంచి మీ పాత్రిపు[illegible]
యుండు మావంటివారల కుర్వియిమట
ఆదిలక్ష్మ్యాంబ మీకిది యబ్బురంబె
ధరణి దయచేసి రక్షించు దయవలిన్ని ॥ ॥ 59 ॥

సీ॥ బహుదినంబులనుండి బంధుల నెడబాసి
మమ్ము నమ్మితిరని మదిదలంచి
దయతో[illegible]డుతిను నీదు ధవుడు సీతారామ
ప్రభుడు బోషించినయట్టి నేరునుంచి
బహుదినంబులనుంచి బరగ వెంట్యాదులు
వచ్చి[illegible]నామని [illegible]మున్నచ్చి

వరుసను మేమింతవఱకు లోపంబుగా
నీక బోల్చిచితిమంచు నెఱుఁగరాని

సీ॥ ఆశ్రితుని విన్నపంబును నాలకించి
తెరగనట్టువంటి జీవనాధారమునకు
భూస్థితినొసంగి మమ్ముఁబ్రోచి మిగుల
యశముగను మాదిలక్ష్మాంబ వసుధలోన ॥ 60 ॥

క॥ సీతారామ నృపాలుని
ఖ్యాతిగ రక్షించి తుదకు కరుణను నన్ను
న్నీ తాపు జూపి చనియెను
యీ తెరి భువి కొసఁగినన్న నేలుము తల్లీ! ॥ 61 ॥

క॥ అర్థము కంటెను మిగులఁ బ
దార్థమునకు ధరలు హెచ్చె తగ మీరెడు నీ
యర్థమున బ్రతుకఁ జాలము
సార్థకముగ భూమినొసఁగ సాకుము తల్లీ! ॥ 62 ॥

శ్రీమాన్ రంగాచారి గోపాలుపేట.

శా॥ శ్రీ సీతాసతియంకపీఠి వెలయన్ సింహాసనాసీనుఁడై
క్ష్మీశుల్ సోదరులెల్ల గొల్వఁగ సమిగ్ధేహాంత రాళంబునన్ ।
వాసిన్గాంచిన రామచంద్రుఁడు కృపావారాశి గద్వాల భూ
మీశున్ బ్రోచుత రామకృష్ణ వసుధాధీశాంకితున్ సత్వరన్ ॥

సీ॥ శ్రీసమంచిత సువిశేష వైభవ పద
నిత్యనివాసుడై నెగడె నెవడు
సురుచిరకౌస్తుభ స్ఫురిత వక్షస్థల
విభ్రాజమానుడై వెలసె నెవడు
లతశంఖచక్ర గదాపద్మ వనమాలి
కాభూషితుండన గాంచె నెవడు
శిష్టదుష్టాసురో జ్జీవనశిక్షాప్ర
శస్తవిక్రమదయా శాలి యెవడు
గీ॥ అట్టి గద్వాలపురవాసు డమలవాసు
డైన కేశవు(డొసగుత భాగ్యములను
సతత సౌఖ్యంబులను మహా శ్వాసహా మొదవ
పరమ శుభపాణి లలిత గద్వాలరాణి ॥ 64 ॥

మ॥ ధర సంస్థానములెన్ని యోగలవు సద్ధరాత్ములౌ రాజులు(న్
పరమైశ్వర్య సమగ్రతా శ్రితులు సత్ప్రాజ్ఞానూన దానక్రియా ।
పరులుం గల్గినగాని తద్విశేషమునే పాటింపగా పండితో ।
త్కర సన్మానమె సాధనంబనెడు నీ త్యాగంబుతో బోలునే ॥
॥ 95 ॥

ఉ॥ మానక సత్కవీశ్వరుల మన్ననజేసి యభీప్సితార్థ స ।
న్మాన పురస్సరంబుగ సమంజసధర్మము గద్దువాల సం ।
స్థానమునం జనించు సతతంబును కీర్తిని నిల్పినావు సు ।
జ్ఞానము గూడి తల్లిరో సుఖంబుగ రంజిలుమా విభూతిచే ॥ 66 ॥

(కవి చమికలి చెన్నారెడ్డి.)

గీ॥ భూమిపత్రిజలను తల్లియై పోషించుచుండి
శత్రుకోటి నణంపగ జండికయగుచు
విబుధనుతిపాత్రమై భువి వెలయుతల్లి
ఆదిలక్ష్మమ్మ హరికృప నలరుగాత ॥ 67 ॥

క॥ విద్వత్ప్రభు పుత్రికై
విశ్వాత్ప్రభుడై సమస్త విద్వన్నుతుడౌ
గద్వాల్ నృపు జామాతను
తద్విష్ణుండు కరుణబోషించుత౯ సోమనృపు౯ ॥ 68 ॥

గీ॥ తనదు విద్యయు భర్త రాజ్యాంగవిషయ
వర్తనమునకు దోడ్పడ బరమసాధ్వి
ముద్దుబిడ్డల తల్లియై బుధులవలన
నాదరముగాంచు వరలక్ష్మమాంబయెపుడు

గీ॥ దేవసేనాధిపత్యంబు దిగ్గవిడిచి
మర్త్యరాజ్యాధిపత్యంబె మానసమున
గోరి వచ్చుసోమేశ కుమారునకును
అభ్యుదయమిచ్చు గద్వాల యచ్యుతుండు ॥ 69 ॥

గీ॥ చిన్నవయసున హరిభక్తి గన్నతల్లి
విద్యశీలంబు భూషలై వెలయుతల్లి
యమలచారిత్ర బుచ్చివీరమ్మగారు
హరికరుణ శుభాకలనంబు నందుగాత ॥ 70 ॥

గీ॥ అవెలత్రామ్మంబ తోఁబుట్టు వైరహింప
ఆదిలత్మ్మంబకును సజనైనలక్ష్మి
తనదనుగ్రహామున విలసిల్లి దనరుచున్న
భవ్యకీర్తి వాసారెడ్డి ప్రభుత వెలయు ॥ 71 ॥

— భు జం గ రా ట్ట్వి. —

సీ॥ భవదధీనంబుగా • భావించినాడని
కష్టంబునాజీవంబు • కన్నతల్లి
దారాపుత్రాదిబాం • ధవులబాసియు నెలల్
గడచె నేటికి రెండు • కన్నతల్లి
మనోభీష్టకరి • మంబెరుంగను పత్రి
కలు వేయుబంపితి • కన్నతల్లి
కనులారనిద్రపో • వ్యాంబెరుంగక గుండె
గనలి వేసారితి • కన్నతల్లి
గీ॥ రెడ్డికులరాణి వీవు నే • రెడ్డికవిని
నామిమ్మాశ్రయించితి • కన్నతల్లి

తవిలివీక్షించి నాదరి ♦ ద్రముసడంచి
కరుణ రక్షింపుమమ్మ స ♦ న్గన్నతల్లి ॥ ॥ 72 ॥

గీ॥ పరమపావనుడగు బుచ్చి ♦ దొరకు మొట్ట
మొదటిదరఖాస్తు నాయదే ♦ గదతలంప
గరుణవీక్షించి దౌహిత్ర ♦ గౌరవంబు
గావనీభారమేగదా ♦ కన్నతల్లి ॥ ॥ 73 ॥

సీ॥ ధాత్రీశవినుత గ ♦ ద్వాల మహారాణి
సాధ్వీమతల్లి స ♦ త్సుముఖమునకు
శపిభుజంగారెడ్డి ♦ సవినయంబుగ నమ
స్కారశతంబును ♦ సలిపి విన్న
వించువిజ్ఞాపన ♦ వినుమహాతల్లినే
పట్టంబుకేతెంచి ♦ పదివదేను
రోజులయ్యెను నిత్య ♦ భోజనంబారెడ్డి
హోటలులో ♦ చేయుచుంటినేడు
గీ॥ పదియురూప్యంబు లతనికి ♦ బాకిదేలి
నాడ దయచేసియిప్పించి ♦ పట్టులైన
బాకిదీర్చుచు గద్వాల ♦ పట్టణమునకు
జేరి బుచ్చిదొరవమ్మాణి ♦ గారిగొలుతు ॥ ॥ 74 ॥
శా॥ శ్రీలక్ష్మీయుతమై జగద్విదితమై శ్రీయన్కరంబైన గ
ద్వాలోర్వీతల ప్రభ్వీశి విమలమాతా నీదు వుత్రుిందు వి।

ద్యాలంకారి భుజంగరాట్కృవి మహాశ్లోకంబు చెంపెఁ గృపా
లోలత్వంబున గ్లానుకంపుటకు వేలుఁగా వేలుగా మొక్కుచుఁ
॥ 75 ॥

గీ॥ భోజనము సేయు లోనికి బోయినపుడు
మంచినీళ్లకు చెంబులేదంచు కాపు
వాండ్రు బాధించు బాధ యివ్యాళనుంచి
బాపెనో తల్లి! సత్కృపా పతమతల్లి! ॥ ॥ 76 ॥

ఉ॥ కాపులతోడ జెప్పుము జగజ్జననీ పరిపూర్ణ సత్కృపా ।
పెంతెవృత్తి భోజనవిధీ విషయంబులయందు నాపయిఁ ।
కోపము సేయకుండ కలకూరలతోడను వద్దనంబు నం ।
తాపము జెందనీక ప్రమోదంబున నే ముడటంచు నేర్పుతోఁ ॥
॥ 77 ॥

గీ॥ తల్లి నీ పైనచేతనే నుల్లమలర
చనువుగా నిట్లు వ్రాసితి సంతసించ
వమ్మ నన్నును బుచ్చిదొరమ్మ లట్లు
జూచి రక్షించవమ్మ విశుద్ధచరిత ॥ 78 ॥

గీ॥ కులముచరితోజ్వలంబయి జెలగు రెడ్డి
గాన నేనన్యులను వేడబోను గాన
తల్లి నెనరుంచి రక్షించు బిల్ల నీదె
భారమునికుంతు నిన్నునే ప్రస్తుతింతు ॥ 79 ॥

శ్రీ ర స్తు.

శ్రీ శ్రీ శ్రీ గద్వాల సంస్థానాధీశ్వరులగు,
శ్రీమంతిరాణి ఆదిలక్ష్మీదేవమ్మ బహద్దరువారి
గు ణా భి వ ర్ణ నా భి నం ద న ము.

———(0)———

సీ॥ ఝాన్సి లక్ష్మీబాయి సామ్రాజ్యమేలి తా
ప్రజల కైమోడ్పుల బడసినట్లు
ఆల యహల్యాబాయి యవనీతలంబెల్ల
శాసించి సత్కీర్తి జాటినట్లు
నాగమాంబిక శతృనాశనం బొనరించి
పదిమందిలో మెప్పు బడసినట్లు
విక్టోరియారాణి విశ్వంబు పాలించి
కడలేని ప్రఖ్యాతి గాంచినట్లు
గీ॥ రాణులందున పరువు మర్యాదలందు
పాలనమునందు వితరణ బలమునందు
మించి తలమానికంబవై మెరసినావు
దాన కంకణపాణి! గద్వాలరాణి!

సీ॥ అన వేమభూపాలు డార్జించిపోయిన
మిన్నదిక్కుల కెగదన్ను కీర్తిఁ
వీరభద్రారెడ్డి విరజిమ్మిపోయిన
అత్యంత దేశ భాషానురక్తి

30

చినవేమనార్యుంఘు నేకరించి కులంబు
వెలయింపజేసిన విశ్వదీప్తి
నాగమాంబిక మున్న నాటిపోయిన రాజ్య
తంత్రనైపుణ్య సంధానగరిమ
గీ॥ చెరిగిపోకుండ మీపూర్వ ధరణివిభులు
నిలిపినారమ్మ వన్నెచిన్నెలను గూర్చి
నీవు దానికి మెరుగు సంధించినావు
దాన కంకణపాణి! గద్వాల రాణి!

సీ॥ చేజారిపోయిన స్వీయసంస్థానమ్ము
నీప్రజ్ఞచేత గణించినావు
కనిపెట్టుకొనియున్న కవిచాతకంబుల
దానాంబుధారల దనిపినావు
విభుఁడులేనికొరంత వెలితిగానీకుండ
సంస్థాన ప్రజలను సాకినావు
రత్నకిరీటాది రమ్యభూషణముల
వెంకటేశ్వరున కర్పించినావు

గీ॥ తాత తరములనాటి ప్రఖ్యాతినిల్పి
కులమునకుపేరు కీర్తులఁ గలుగఁజేసి
త్యాగ దీక్షాపటిమపేరు మ్రోగినావు
దానకంకణపాణి! గద్వాల రాణి!

సీ॥ సాహిత్య సామ్రాజ్య సార్వభౌమత్వంబు
పడలాగుకొన్న సర్వజ్ఞుఁడైన
మధుర, కవిత్వ నిర్మాణచాతుర్యంబు
గలిగిన సత్కావ్య కర్తయైన
గ్రంథరహస్యముల్ గాలించి గాలించి
చర్చించు సద్విమర్శకుఁడైన
అసమాన విద్యాశయములెల్ల దిగమ్రింగి
గంతుమీరిన పండితుండైన

గీ॥ తల్లిరో! విను మీదు సంస్థాన భూమి
కడుగుబెట్టి సన్మానంబు లందకున్న
వాడు పండితుఁడును కవి కాడు కాడు
దానకంకణపాణి! గద్వాల రాణి!

సీ॥ నీకీర్తి-వల్లికల్ నిఖిల దిక్కులయందు
నల్లిబిల్లిగ లీల నల్లుగాక
శ్రీ యాదిలక్ష్మీరాజ్ఞీ నీదు పాలన
ప్రజల సన్నుతులను బడయుగాక
అనయంబు నీసేవలంది రెడ్డికులంబు
గౌరవాధిక్యతల్ గాంచుగాక
రాగల గద్వాలరాజును నిను వెంక
టేశ్వరుండెపుడు రక్షించుగాక

గీ॥ మాతృభాషాభిమాన సన్మానమెపుడు
మీరు సంస్థానమున పెంపుమీరుగాక
ఆంధ్రుల చరిత్రలో సువర్ణాక్షరముల
బరగ మీకీర్తి లిఖయింప బడును గాక.

స్వస్త్యస్తు.

ఇట్లు,
భవచ్ఛ్రేయోభిలాషి,
బూదూరు రామానుజులురెడ్డి,
ఆస్థానోపాధ్యాయుడు.

బోర్డుహైస్కూలు,
తిరుత్తని చిత్తూరు జిల్లా,
1—4—1931



నీతిమంజరి.

సూచిక.

ఈగ్రంథము ప్రథమశిక్షా బాలురకు ఉపయోగార్థమై నీతిబోధకమగు వేమనపద్యములు సుమతిశతక పద్యములు భారతిపద్యములు భర్తృహరిపద్యములు కొన్ని గ్రంథములలోని ద్విపదలు చేర్చి ఏర్పఱుపఁబడినది సాధారణముగా వేమనపద్యములు ఆటవెలదులును సుమతిశతక పద్యములు కందములును గనుక ఆగుఱుతులు ఆరంభమున ఒకతాపునే వేయఁబడును. వేఱుదినుసు పద్యములు కలిసియున్నదానికి మొదట ఆగుఱుతు వేయఁబడియుండును.



నీతి మంజరి.

—(०)—

ఆ ట వె ల దు లు.

—♦—

చిత్తశుద్ధిగల్గి చేసిన పుణ్యంబు
కొంచమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱి వృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినుర వేమ ॥ 1 ॥

తామసించి చేయ దగ దెట్టి కార్యంబు
వేగిరించిన దది విషమగును
పచ్చికాయ దెచ్చి పడవేయ ఫలమౌనె ॥ వి ॥ 2 ॥

చంపదగిన యట్టి శత్రువు తనచేత
జిక్కెనేని కీడు చేయరాదు
పొసగ మేలు చేసి పొమ్మనుటే చాలు ॥ వి ॥ 3 ॥

అల్పుడెప్పుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా ॥ వి ॥4॥

ఓగునోగుమెచ్చు నొనరంగనజ్ఞాని
భావమిచ్చిమెచ్చు బరమలుబ్ధు
పందిబురదమెచ్చు బన్నీరుమెచ్చునా ॥ వి ॥ 5 ॥

మేడిపండుజూడ మేలిమైయుండును
పొట్టవిచ్చిచూడ బురుగులుండు
బెరుకువానిమదిని బింకమీలాగురా ॥ వి ॥ 6 ॥

అనువుగానిచోట నధికులమనరాదు
కొంచముండుటెల్ల గొదవకాదు
కొండయద్దమందు గొంచమైయుండదా ॥ వి ॥7॥

అనగననగరాగ మతిశయిల్లుచునుండు
తినగతినగవేము తియ్యనుండు
సాధనమునబనులు సమకూరుధరలోన ॥ వి ॥ 8 ॥

గాజుకుప్పెలోన గడగుచు దీపంబ
దెట్టులుండు జ్ఞానమట్టులుండు
దెలిసినట్టివారి దేహంబులందున ॥ వి ॥ 9 ॥

గంగిగోవుపాలు గంటెడైననుజాలు
కడవెడైననేమి ఖరము పాలు

భక్తిగలుగు కూడు పట్టెడైనను జాలు ॥ వి ॥ 10 ॥

ఉప్పు కప్పురంబు నొక్కపోలిక నుండు
చూడ చూడ రుచుల జాడవేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయా ॥ వి ॥ 11 ॥

పరగ రాతిగుండు పగులగొట్టగవచ్చు
కొండలన్ని పిండి గొట్టవచ్చు
కఠిన చిత్తుమనసు కరిగింపగారాదు ॥ వి ॥ 12 ॥

తప్పులెన్నువారు తండోపతండము
లుర్వి జనులకెల్ల నుండుదప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు ॥ వి ॥ 13 ॥

అంకిలెరిగి మాటలాడనేర్చినపుడె
పిన్న పెద్దతనము లెన్ననేల
పిన్నచేతిదివ్వె పెద్దగా వెలుగదా ॥ వి ॥ 14 ॥

పదుగురాడుమాట పాటియై ధరజెల్లు
నొక్కడాడుమాట యొక్కదెందు
ఊరకుండువాని కూరెల్లనోపదు ॥ వి ॥ 15 ॥

ధార్మికునకుఁగాని ధర్మంబు గవరాదు
కష్టజీవికెట్లు గానఁబడును
నీరుచొరకలోతు నిజముగాఁ దెలియదు ॥ వి ॥ 16 ॥

అన్నమడుగవలవి కన్నంబు బెట్టిన
బాఅవేయుదాన ఫలితమేమి
ధనికునకునొసంగు దానంబులటువలె ॥ వి ॥ 17 ॥

కోపమునఘనత కొంచెమైపోవును
కోపముననుమిగుల గోడుజెందు
కోపమడచెనేని కోరికెలీడేరు ॥ వి ॥ 18 ॥

క॥ నిరుపేదల రక్షించెడు
సరసుడు నెరదాతగాక సంపన్నుల దా
భరియించువాడు దాతయె
మెరమెచ్చుల దాతయతడు మేదినివేమా ॥ 19 ॥

క॥ మరవవలె పాపసంగతి
మఱవంగావలెను దురము మఱి విశ్వములో
మరువవలె. బరులనేరము
మరవంగావలదు మేలు మహిలోవేమా ॥ 20 ॥

కందములు.



ఉపకారికి నుపకారము
విపరీతముగాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ ॥ 21 ॥

ఒప్పెసుడదస [illegible] చెడి చెడు
నప్పురుషుని గోత్రమందు నదియెట్లన్నన్
సర్పంబు పడగనీడను
గప్ప వసించిన విధంబు గదరా సుమతీ ॥ 22 ॥

కనకపు సింహాసనమున
శునకము గూర్చుండబెట్టి శుభలగ్నమునన్
దొనరగ బట్టముగట్టిన
వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ ॥ 23 ॥

కూరిమిగల దినములలో
నేరము లెన్నడును గలుగ నేరవు మరియా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ ॥ 24 ॥

చీమలు పెట్టిన పుట్టలు
పాములకిరవైనయట్లు పామరుడు దగన్
హేమంబు గూడబెట్టిన
భూమీశుల పాలజేరు భువిలో సుమతీ ॥ 25 ॥

తలనుండు విషము ఫణికిని
వెలయంగా దోకనుండు వృశ్చికమునకున్
తలదోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ ॥ 26 ॥

బలవంతుడ నాకేమని
పలువురతో నిగ్రహించి పలుకుట మేలా
బలవంతమైన సర్పము
చలిచీమల చేతజిక్కి చావదె సుమతీ ॥ 27 ॥

కులకాంతతోడ నెప్పుడు
కలహింపకు వట్టితప్పు ఘటియింపకుమీ
కలకంఠి కంటకన్నీ
రొలికిన సిరియింటనుండ నొల్లదు సుమతీ ॥ 28 ॥

మాటకు బ్రాణము సత్యము
కోటకు బ్రాణంబు సుభటకోటి ధరిత్రిన్

చోటికి బ్రాహ్మణము మానము
చీటికి బ్రాహ్మణంబువ్రాలు సిద్ధముసుమతీ ॥ 29 ॥

వినదగు నెవ్వరు సెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
కనికల్లనిజము దెలిసిన
మనుజుడెపో నీతిపరుడు మహిలోసుమతీ ॥ 30 ॥

సరసము విరసముకొరకే
పరిపూర్ణసుఖంబు లధికబాధలకొరకే
పెరుగుట విరుగుటకొరకే
ధరదగ్గుట హెచ్చుకొరకె తథ్యముసుమతీ ॥ 31 ॥

చేతులకు తొడవుదానము
భూతల నాథులకుదొడవు బొంకమిధరలో
నీతియె తొడవెవ్వారికి
నాతికి మానంబుతొడవు నయముగ సుమతీ ॥32॥

కొంగగాని కొడుకు పుట్టిన
కొంగామియెగాదుతండ్రి గుణములఁ జెరుచున్
చెరకుతుద వెన్ను పుట్టిన
చెరకున తీపెల్లజెరుచు సిద్ధముసుమతీ ॥ 33 ॥

దగ్గరకొండెము చెప్పెడు
ప్రెగ్గడపలుకులకురాజు ప్రియుఁడై మరితా
నెగ్గు ప్రజకాచరించుట
బొగ్గులకై కల్పతరువు బొడుచుటసుమతీ ॥ 34 ॥

నడువకుమీ తెరువొక్కట
కుడువకుమీశత్రునింట గూరిమితోడన్
ముడువకుమీ పరధనముల
నుడువకుమీయొరులమనసు నొవ్వగసుమతీ ॥ 35 ॥

ఉపమింప మొదలుతియ్యన
కపటంబెడనెడనుజెరకు కైవడినేపో
నెపములు వెదకును గడపట
గపటపుదుర్జాతిపొందు గదరాసుమతీ ॥ 36 ॥

ఎప్పటికెయ్యది ప్రస్తుత
మప్పటికామాటలాడి యన్యులమనముల్
నొప్పింపక తానొవ్వక
తప్పించుకతిరుగువాడు ధన్యుడుసుమతీ ॥ 37 ॥

ఎప్పుడు సంపదగలిగిన
నప్పుడుబంధువులువత్తు రదియెట్లన్నన్

దెప్పలుగ జెరువునిండిన
గప్పలువదివేలుచేరు గదరాసుమతీ ॥ 38 ॥

కమలములు నీటబాసిన
గమలాప్తునిరశ్మిసోకి కమలినభంగిన్
తమతమ నెలవులుదప్పిన
దమమిత్రులుశత్రులౌట తథ్యముసుమతీ ॥ 39 ॥

ఉత్తమ గుణములునీచున
కెత్తెఱగునగలుగనేర్చు నెయ్యెడలందున్
నెత్తిచ్చి కరగిపోసిన
నిత్తడి బంగారమౌనె యిలలోసుమతీ ॥ 40 ॥

గీ॥ విద్యయొసగును వినయంబు వినయమునను
బడయుపాత్రత పాత్రతవలనధనము
ధనమువలనను ధర్మంబుదానివలన
నైహికాముష్మికసుఖంబులందునరుడు ॥ 41 ॥

గీ॥ జరయుమృతియులేని పనుకల్పుప్రాజ్ఞుండు
ధనమువిద్యగూర్ప దలపవలయు
ధర్మమాచరింపదగు మృత్యుచేదల
పట్టియాడ్చబడిన [illegible] ॥ 42 ॥

గీ॥ నీతిలేనివాని నిందింత్రులోకులు
లేదుసేగిలాతి లేకయున్న
గానమానవుండు పూనికనయవిద్య
గడనసేయ మొదల గడగవలయు ॥ 43 ॥

క॥ ఎరుకగలవారి చరితలు
గరచుచు సజ్జనులగోష్ఠి గదలక ధర్మం
బెరుగుచు నెరిగినదానిని
నురవ కనుష్ఠించునది సమంజసబుద్ధిన్ ॥ 44 ॥

క॥ పురుషుండు రెండుదెరగుల
ధరనుత్తము డనగబరగు దానెయ్యెడలం
బరుసములు పలుకకునికిన్
దురితంబులు వొరయుపనుల వొరగుటవలనన్ ॥ 45 ॥

క॥ తనులోకము గొనియాడగ
వినియుబ్బడు సజ్జనుండు వెండియుగడు మే
లొనరించు గీడొకించుక
యునుదన దెసనొపనికి యుడుగుచువచ్చున్ ॥46॥

తే॥ చెల్లియుండియు సయిరణ సేయునతడు
శేదవ్వత్తియును నర్థికి ప్రియముతోడ

దనకుఁగల భంగినిచ్చు నతండుఁ బుణ్యా
పురుషులని చెప్పి రార్యులు బుధవరేణ్యా ॥ 47 ॥

క॥ జనులకు నొవఁబాటగు విధ
మునఁ నడుచుచు లోకనింద్యముల నుడుగుచు మీ
ఱిన యొకని కలిమి కులుకక
మనుజులతోఁ బొందిఁ బొసగిమనుటొప్పునృపా ॥ 48 ॥

క॥ కోపము నుబ్బును గర్వము
నాపోవని యునికియును దురభిమానము ని
ర్వ్యాపారత్వమునను నివి
కాపురుష గుణంబులండ్రు కౌరవనాథా ॥ 49 ॥

తే॥ తగినవేషంబు దనువాన పొగడుకొనమి
నొచ్చియును గీడువలుకమియిచ్చి వగవ
కునికి తనకెంత నడవకయున్న పథము
దప్పకుండుట నడవడి యొప్పుకేయు ॥ 50 ॥

క॥ పరుల ధనమునకు విద్యా
పరిణతికిం దేజమునకు బలమునకు మనం
బెరియఁగ నసహ్యపడున
న్నరుడుఁ దెవులులేని వేదనంబడు నధిపా ॥ 51 ॥

కం॥ చెలిమియు బగయును దెలివియు
గలకయు ధర్మంబు బాపగతియును బొంపుం
మలుపతనంబును వచ్చును
బలుకుపడినకాన బొసగ బలుకగవలయున్

కం॥ మనమునకు హితంబును బ్రియ
మును బథ్యము దథ్యమును నమోఘము మధురం
బును బరిమితమును నగుపలు
కొసరగ బలుకునది ధర్మయుతముగ సభలన్ ॥ 53 ॥

ఆ॥ సత్యమును శమంబు శౌచంబు లేక నా
స్తిక్యమును నిషిద్ధసేవనంబు
గలిగితిరుగు దుష్ట కష్ట జనశ్రేణి
బొలియు నుభయలోకములకు గాక ॥ 54 ॥

తే॥ సర్వతీర్థాభిగమనంబు సర్వవేద
సమధిగమము సత్యంబుతో సరియుగావు
ఎరుగు మెల్లధర్మములకు నెందు బెద్ద
యండ్రు సత్యంబు ధర్మజ్ఞులయిన మునులు ॥ 55 ॥

46

మేలుకొలుపులు.

మేలుకొను శ్రీరామసోదర మేలుకొను కల్యాణగుణధర మేలుకొను కారుణ్యసాగర మేలుకొనరయ్యా స్వామీ మేలుకొనరే ॥

భానుడుదయంబైన పూర్వభాగమున చీకటిదొలంగెఁ జ్ఞానపూర్ణుండైన దేవరదివ్యతేజమునా మానినీ యభిమానమది నామదికినంటక దాస్యమొందితి పూనికెతొదగిలుండఁగా కృపతోడ మేల్కొనరే స్వామీ మేలుకొనరే ॥

వకుళభూషణ యతివరాదులు వాసిగల శ్రీనివాసగురువులు సకలమా కల్యాణగుణముల సారమంతయుమాప్రకటమా నాఁడొక బహువిధమువొకటి చిత్తమునందుఁదలచక అఖిలశాస్త్రమ్యములఁ దెలిపిన ఆర్య మేల్కొనరే స్వామీ మేలుకొనరే ॥

మంత్ర మంత్రార్థములు శ్రీవచనాది భూషణమూల్య హృదయం బొంచిగల తిరువాయిమొడి దివ్య ప్రబంధములూ సంతతము యెడవాయకను మీచెంత నుండిన దాసులకు యేకాంతమున గలరు పంక్తిఁ దెలిపిన పరుడమేల్కొనవే స్వామీ మేలుకొనవే ॥

పరమభాగవతోత్తములు సిరివరులు శ్రీరంగార్యవర్యులు యిరవుగా మిమ్ముఁజూచి దేవర తిరువడి ఘనయందుణా గురియు సమున్నకవుందుమని మీగుణముఁ గొనియాడంగవిని నేమరియు సేవింపఁదలనిమదిలో మరువురాదికనూ స్వామీ మేలుకొనవే॥

పన్నగను బ్రాలాపురిని వెలశ్యున్న ముద్దుల. చెన్నకృ
ష్ణుని సన్నుతంబగు చూశికుడుతను సఖుల నిద్దరినీ వృన్నతంబగు
వేణువాపము మీాచిన్ని పాదయుగములూ తిరుక్కన్నులను సే
వింపవలసిన పరుడ మేళ్కానవే స్వామీా మేలుకొనవే ॥

శ్రీరామజయం.

పాట.

పార్వతీ పుత్రుణీ ప్రథమమందుఁ దలచుకున్న శ్రీ
కృష్ణునుచు స్వామి ప్రస్తుతించెదా॥ రామరామరామయనుచు
విన్నవించెదా వాక్కునందు సరస్వతీ చేకొని యుండెటవుడు
మాకు వరములిచ్చి పాలాకుగాకు రాముడా చింతవున్న మన
సులోను యెంతవేడుకున్నగాని యింతనెవరులేదె లక్ష్మికాంత
రాముడా అంతరంగమందు చాల చింతఁజేయుచుంటిగాని పం
త మీాడేర్చు మదానంత రాముడా కొలువులో ద్రౌపతీ కో
రమీాకు మొరలు పెట్ట వొలువలొసగిపట్టె కంస వైరి రాముడా
మడుగులో గజేంద్రుఁడూ మకరిచాత హింసపడ్డ కరి మొరాల
కించిపట్టె ఘనుడ రాముడా వెతలుఁ జెప్పుకొను నాకు యిత
రు లెవరుఁ గానరారు గతినీవనుచు నమ్మిన మతిపరాముడా

అరమరాలేక నేను యెవరితోనుఁ జెప్పుకోంను నీవుఁదప్ప సరు
లు మాకు యెవరు రాముడా అరణ హృదయ మనుచుస్వామి
చరణములాలు నమ్మినాను కరుణతోడ మమ్ముఁగావు ఘనుడ
రాముడా భక్తవత్సలుఁడనుచు చాల చిత్తమూన నమ్మినాను
శత్రుసంహారమ్ము వేగసేయు రాముడా వుల్లమముగ స్వామిపా
దపద్మములాలు నమ్మినాను తల్లిదండ్రివైన కౌసల్య రాముడా
మరుదు లక్ష్మణమామగారు మమ్మువిడానాడినపుడు స్థిరముగాను
నిర్వహించినట్టె రాముడా ఇట్టి సంసారమూన కష్టమనుభవించ
లేను ఘట్టిగాను దండిపట్టుఁజూపు రాముడా కానుజేయుని హీం
సజనుల యూసరించలేనుస్వామి యీశనీకుఁ దోసిలొగ్గినాను
రాముడా భూత దయల స్వామివనుచు ప్రఖ్యాతిగాను నమ్మి
నాను చాటివట్టు నీజెకీర్తిః సీతరాముడా ఎన్ని నేరాములున్న
మన్నించు యిందరిలోమన్న నాతో నన్నుఁగావుమన్న రాముడా
అతఁడు పిన్ననాటనుంచి అన్యోన్య స్నేహమూన నన్ను విడా
నాడినాడు అయ్య రాముడా శ్రీధరూడనీవు దండి ఆవరూపు
యెక్కుడైన బాధలేల మాకు వినోద రాముడా క్షీరశయన
నేము మీవారమయ్యి వుండెటపుడు చారదీసి గారవించవేమె
రాముడా నరుమవంటివాడు మిమ్ము దొరవనీ అనుసరిస్తె భార
మిచ్చి వాన్ని నిర్వహించు రాముడా తప్పలెరుగస్వామి నేను
కంటిరెప్ప గాదిట్టువలన వోప్పగాను గావుమా యప్ప రా
ముడా స్వామి వినవే నాసనులుఁ జాలలేని బొంగరములు చేరు
లేని వులియ్యాలలారమె రాముడా అర్థమూలేదు నీరార్థకార్యై

నాను పదార్థకామేనీవు పట్టాభిరాముడా ॥ వెయిల భంగులను
చుసిమిమ్ము మేలుగానుగోరినాను మూలధనమనీవునాకు చా
టరాముడా ॥ శైవమనుచునమ్మినాను అక్షయమేమొయిస్తివ
నుచు ప్రజలునవ్వకుండజూడు విజయరాముడా ॥ పద్మనాభ
మిమ్ముగొలిచి భాగ్యమనుభవిస్తివనుచు పొగ్గళించినాడ వాభా
గ్యరాముడా ॥ మాధవసేవారి కితరబాధలంటుగాదు స్వామినీ
దయానామీద లేదెరాముడా ॥ మందారిధారిపనుచు నెందు
దోచదామెనింక నింపపాలుగాకు గోవిందరాముడా ॥ చిక్కు
పడ్డస్వామినేను బొక్కగాసని పామువలెనె దిక్కునీవె చక్రమడ్డ
పెట్టురాముడా ॥ చవిటివానిపద్దయింతశంకుప్రాదివేడుడున్న మే
లుగానరాదు లాభమేమిరాముడా ॥ బలిమూలుకున్న యారా
తికైనచెముటబెట్టు నీతితోడనీకు చముటలేదురాముడా ॥ పా
పమూలకొరకుతల్లి కూపమూలొజిక్కినేను పారిపుచేరినాను
నీదాపురాముడా ॥ అనుదినముస్వామినిన్ను అనుసరించుచు
న్నాను కనునొనికష్ట మీడేర్చురాముడా ॥ సీలపర్ణుడనుచుమి
మ్ము మేలుగానుగోరినాను చేంపాడికండ్లనిండ చూడురాము
డా ॥ సంపెంగతైలమూను వంపతులకుసిరసునంటి కొప్పెరాలొ
జలమునించి నారెరాముడా ॥ పన్నీటజలకమార్చి పట్టుపీతాం
బరామునిట్టి తిరూమణిబొట్టు పెట్టిరాముడా ॥ అత్యశంభూ
శేకీముత్యా[illegible] మూ[illegible] హెచ్చుగానుపచ్చలపతక మేయు
రాముడా ॥ కోటిసూర్యులవెలగు కిరీటమూధరించినారు నీకుని
లువుటద్దమూ[illegible] జూ[illegible] పెరాముడా ॥ కుడదనంపుసందిటీ దండలొ

ప్పైస్వామికపుడు ఘంటలూ మోలాఘంటలమరెగాముడా ॥ అ
ళరుగంధములదినారు సిగనపూలదండజుట్టి మగువసీతస్వామినీ
కు తగునెరాముడా ॥ ఆదిలక్ష్మితోగూడి హంసతూలికెపాన్పు
పైన నిద్రవోభద్ర చారిత్రరాముడా ॥ అష్టమీనవమిదశిమి
ఆదివారమ్ములనాడు యేకాదశీనాడు యెప్పుడైనను భక్తితో
యీపాటబాడినవిన్నవారికి చాలముక్తైదతనముసంపదించునూ
చాలమోతుమ్మలిచ్చు సంపతించునూ రామరామరామయ
నుచువిన్నవించెదా ॥

పాట.

తలవాకిటనున్నదాసినీ నన్నుపిలువసంపరె పరాదేసినీ ॥
కులమేమీ స్థలమేమీ గుణమె కారణమాని పలుకారించకున్న
భాష్యకారులయాన ॥ తల ॥

కులముద్ధరించిన స్వామీనీ చూడ కోరుకొన్నది మో
క్షకామినీ అలిగినాతోనీవు చెలముసాధించేవు కులశేఖరాళ్వా
రి గురుపాదముల ఆన ॥ తల ॥

పంచసంస్కారీని గానటేనేనీ పంచగామిక యుండలేద
టే పంచేకామలమైన పరమైనావస్తూ పంచనున్న తిరుప్పాణి
యాళ్వారుల యాన ॥ తల ॥

కుటిలవాదులకీది మంత్రాము సంపెటదెబ్బ మీాతీరూ
మంత్రామూ పటనానెమించిన పాలిగూరిశిసేవ ఘటనాదప్పిన
శఠకోపాచార్యుల యాన ॥ తల ॥

పరమార్థమగు స్వాశేషమూ నాకూ కరుణించితె విశే
షమూ స్థిరమూగ నన్నూ మీనరసారాధివశంటే తిరుమంగ
యాళ్వారి గురుపాదములానా ॥ తల ॥

నరసింహాచార్యుల చాతనూ మేము పరయోగుల సే
వింతుమూ స్థిరమైన భక్తిసుస్థిరమైన మది నాదినవుమూ నా
పుకమూ సాధించి నుతించి స్మరించీ ॥ తల ॥

ఇట్లు మీ ప్రేమపాత్రురాలగు,
అండాళమ్మ.

ఏమిసేయుదు భాష్యకారులవారి మనసిగ తాళదే స్వా
మి శ్రీ శఠకోప పొన్నడి సరసతోడుతిరాగదే ॥ ఏమి ॥

మించి నాదేహాభిమానముద్రుంచి యాదరించిరే సం
చితజ్ఞానానుష్ఠానము సంపదలు వొసరించిరే పంచసంస్కార
మున అర్థపంచకము బోధించిరే పంచమోపాయార్థ జీవన
మంచిదని లాలించిరే ॥ ఏమి ॥

దాసిననుమని దేశికులకూ దాసిగా నియమించిరే వాసి
గను శ్రీవైష్ణవంబను వన్నెలలంకారించిరే తీసి మెల్లైన మంత్ర
రత్నము తెలివిగాచేనుంచిరే శేషిమిథునా శేషముసు విశేషము
గి సాయించిరే ॥ ఏమి ॥

గురుపరంపర సరళిఁ దెలిపిన గురుకులాంబుధి చంద్రుఁ డితే గరిమతో చరమార్గమనియే గారవించినవారలే పరమపద సాం రాజ్యమనియే భాగ్యమును కృపజేసిరే తరుణిరో రామానుజా ర్యులు దైవమై మమ్మేలిరే ॥ ఏమి ॥



లాలి గురువర సరసరమణీయగాత్రా లాలి కరుణాసి సాగర సాత్రపుత్రా ॥ లాలి ॥ శ్రీరమాపతివై విశిష్టరూపము నా పరరూప కందాళ భావనాచార్యా ॥ లాలి ॥ శరవత్స్యగో పఘన సంతతోద్ధార్యా ధీరులై వాధూల తిరువంశమున నూ చేరి లలి అవతరించిన సారశౌరివై నావారనుచు కందాళభావ నాచార్యా ॥ లాలి ॥ పరిచరులుగల విరుల శయనమున జేర్చి సరసవచనములచే వడుస విలచుచునూ అరవిందలోచనలు అం దముగవాడీ పరగ మిముపూచేరు భావనాచార్యా ॥ లాలి ॥ సుందరదనలు రాకేందువదనలునూ పొందువిరుగొడలందు సం దివక నిలచీ సుందరముగావాడి సోలిపూచేరూ అందుకొని శ్రీ భావనాచార్యవర్యా ॥ లాలి ॥ కొలదిమీరిన శిష్యకోటికినిక్ర పనూ చెలఁగి చరమార్గములు చేపట్ట వలసీమలయ వుపదేశిం చి ఎముల కడతేర్చి బలువైల కందాళ భావనాచార్యా॥లా॥ శరసగిర బుచ్చివెంకట సారశౌరివైనా అరయ వెంకట గురూ దయా పాత్రపుత్రా వారనుచు కందాళభావనాచార్యా॥లాలి॥

నీతిపద్యములు.

ఉ॥ పతిగసేవంగ దైవములు భామలకెందునులేవు స్త్రీత్వమై
పతిగణించెనేని కులభామిని భాసుర భూషణాంబరా
న్వితధనధాన్యగౌరవము విశ్రుత సంతతియున్యశంబు స
ద్గతియును గల్గు నొందుమయి గల్గునెయన్ని తెఱంగులారయన్ ॥

క॥ పతియె చుట్టంబు బక్కంబు
బతియె చెలియబతియె తల్లియుతండ్రియు
బతియెగురువు బతియెదైవంబుగావున
నతనిపనియెనర్పుటయ చూవె ధర్మంబునాతికరయ ॥ 2

క॥ సతికిహపర సౌఖ్యములకు
బతియె నిధానంబు చూవె పరికింపంగా
బతినెడబాసి చెరించెదు
సతికి వ్యర్థగావె సకలసౌభాగ్యంబుల్ ॥ 3 ॥

క॥ పతివాని సదృశబంధువు
పతిదైవాబేదుగడియు పతిసతులకు న
ప్పతియె కనుమేరదప్పిన
గతి కులకాంతలకు వేరుగలదే సెపుమా ॥ 4

క॥ ధనియునధనుడు రూపసియౌ
స్వనివాడవివేకి మూఢభావుఁడ రోగుం
డను గతరోగుఁడనక యుం
గనపతి బాటింపవలయు గామధ్వంసీ ॥ 5 ॥

క॥ గతిపతియె చువ్వోభార్యకు
పతినిగడచినట్టి సత్పారాయణము గ్రుపా
యుత కలదే కావునదా
పతినికి భక్తియుగుటిచ్చు నఖిలశోభంబుల్ ॥ 6 ॥

గీ॥ ఆనపహార్యంబు తేజోమయంబు సర్వ
గుణములకు నలంకారంబు గురుతరంబు
భామలకు బతిభక్తి యపరమైన
భూషణంబట్టివే పెరభూషణములు ॥ 7 ॥

క॥ పాతివ్రత్యముఁ గలిగిన
నాతియనఁగ దైవమనఁజనస్తుత! వేరే
యూతత ధర్మార్థ సుఖ
ఖ్యాతులు సద్భార్యవలన గాదేకలుగుఁగా ॥ 8 ॥

గీ॥ పురుషునందుదోష పుంజంబుఁగల్గిన
నెరిగియోడ సహించునేనిభార్య

పురుషుండదభీష్ట భోగంబు దేహాంత
రంబునందు ధర్మరతియుఁ బడయు ॥ 9 ॥

గీ॥ పాతివ్రత్యము విడిచి పరగమానసముగాచు
కోరఁగవలయు నెంచుకనిన కాయ
మస్థిరంబుగాఁ మరయఁగా చంద్రుండు
చుక్కలుండువరకు దక్కియుండు ॥ 10 ॥

క॥ పతియే దైవంబనియును
పతియే గురుడనియుమదిని భావించితగన్
పతియే గతియని తలచిన
పతివ్రత యనఁబరగుభువినిఁ బలుపురు మెచ్చన్ ॥ 11 ॥

క॥ సత్యమె యోగము జయమని
సత్యమె వేదంబుసకల సాధ్యంబనియున్
సత్యమె యశమని జయమని
సత్యమె జరుపంగవలయు సౌజన్యనిధీ ॥ 12 ॥

క॥ అనృతపు దోషముకంటెన్
వెలలేదిల పాతకంబు వెదకిన నెచటన్
దనరంగ చెరచును యశమును
మునుజేసిన పుణ్యమెడలు మూర్ఖస్వామీ ॥ 13 ॥

క॥ ఏను పతివ్రతనైనను
కాననమును ముట్టడించి గాల్చెడిసీవై
శ్వానరుడు శీతలత్వము
బూనునటనుచుమగువ దుమికెఁబొగలుడవాగ్నిన్ ॥ 14 ॥

క॥ పావకుడు వెరచి శీతల
భావుండై భామవపువు బాధింపకదా
త్రోవయొసగి కరుణించెను
గావున నాసతులమహిమఁ గలనేయెంచన్ ॥ 15 ॥

ఉ॥ సతతమునమ్మనోవిభుని చారుపదాంబుజముల్ మదిన్ సుని
శ్చితగతినిల్పి పూజలను సేయుచునుండుదునేని నేడు నా
పవ్రితయొలర్పమీరు పసిబాలురు గావుతనెన్నగా జగ
త్త్రితయమునావ్రతంబునకుఁ బ్రీతివహించినుతించునట్లుగన్

మ॥ పరమపతివ్రతామహిమ బాటిలు నిన్ను నుతింపమేమెకా
దరయ త్రిలోకముల్ నుతులనారసి సల్పగలేవుమీయెడన్
జిరమతిసత్కృపామతినిజేయుము మద్విభులన్ విశేష సుం
దరమగుబూర్వరూపముల గాలిచియుండెడురీతినెమ్మదిన్ ॥

ఉ॥ గణుతింపంగ మదిన్నిజేశుని సదా గాఢంపునద్భక్తితో
బ్రణతుల్ సేయుచుబూజసల్పుచునుసంభావించుచున్ సద్వ్రల

క్షణచిత్తంబుననుందునేని కఠినాకారంబుతో నీశిలల్
చణకప్రాయములై యభీష్టరుచులెంచన్ గాంచుపక్వంబుగన్॥

మ॥ ఆరయపతివ్రతాంగనల యందుశిరోమణివై వెలంగు నీ
దరిశనమున్ వివాహముల దంపతులెవ్వరుఁ జూచిరేని వా
రిరువురు నాయురర్థముల నెప్పుడొసంగెదు నట్టినీవు నీ
ధర మరి నీశిలల్ చణకభావముగాంచుట నొక్కవింతయే॥

ఉ॥ వరునిపదాబ్జముల్ మది నవారితభక్తిని దాల్తునేని సా
దరమతి సత్యధర్మములదప్పని సువ్రతనేని మన్మనో
వరునకు చేటుజెందక శుభంబగునట్లుగ నాప్రతిజ్ఞ చే
ఖరకరుఁడింకప్రాగ్దిశను గన్పడడంచును సువ్రతాశివన్ ॥

క॥ హరిహర కమలాసనముఖ
సురులందరు నిన్నుఁబొగడ శుభకిరణుడవై
గరిమ నుదయుంచిరమ్మని
పరమ పతివ్రతవచింప భానుడు బొడిచెన్ ॥ 21 ॥

సీ॥ వనరుహాసన మనోవాక్కాయకంబుల
ధవుని దైవంబుగాఁ దలపవలయు
ప్రత్యుత్తరంబీక పనియేమిజెప్పిన
చెవిఁజేర్చి వేగంబె చేయవలయు

సత్తమామలచోట్ల నాప్తభృత్యులయెడ
మాయాప్రచారంబు మానవలయు
ప్రతివాసరంబు శోభన సిద్ధికై నిల
యంబు గోమయమున నలకవలయు
గీ॥ యెపుడు తనుజూచునో విభుడిందువచ్చు
ననుచు నిర్మలమైన దేహంబుదనర
పెనిమిటికి నిష్టమైన భోజనపదార్థ
చయముకడుభక్తితోదాను సలుపవలయు ॥ 22 ॥

సీ॥ విభుఁడువచ్చిన రాకవిని వేగ మెదురుగా
యింటవాకిటకు జానేగవలయు
పతిదెచ్చినట్టి వేపాటిసంగ్రహమైన
నది లోనికింగొంచు నరుగవలయు
కాంతుని చరణముల్ గడిగి పీఠముఁబెట్టి
యనుమతి గృహకృత్య మరియవలయు
నతిరహస్యములైన నాదాయ వ్రయముల
తెలియంగ పతికి బోధించవలయు

గీ॥ పురుషు ననుమతిలేకయు పుట్టినింటి
కొక్కరితయైపోవు టెప్పుడు నుడుగవలయు
వ్రతముదానంబు దేవతా ప్రతతిపూజ
యధివు నానతిలేక చేయుంగవలదు ॥ 23 ॥

సీ॥ పెనిమిటి పెక్కండ్ర వనితల గైకొన్న
సమమైన వర్తన నలుపవలయు
రమణుఁడేగతి నపరాధంబుఁజేసిన
యెగ్గొనర్పక క్షమియింపవలయు
యేకాంతమున ప్రియుడిచ్ఛగించిన తన
సురతనైపుణతయుఁ జూపవలయు
సఖునితో నొనగూడి సవతిగోచరమైన
కోపంబుమాని గైకొనగవలయు

గీ॥ నెట్టిసతికిని పై నిందబుట్టనేని
నోర్చిపలుమారు దడవక నుండవలయు
వనవిహారంబులను మనోవాంఛితార్థ
దానములఁబ్రియుని నిత్యము దనుపవలయు ॥ 24 ॥

సీ॥ పరిజనవాహన పశుపికశారికా
సంరక్షణంబును సలుపవలయు
గురుజనంబులయెడ పరమభక్తివహించి
చెప్పిన యుడిగంబు చేయవలయు
సవతిపట్టున మహాసౌజన్యమైకూర్మి
సోదరిమారుగా జూడవలయు
సవతిబిడ్డలగాంచి సంతసిల్లుచుమది
తనదుబిడ్డలవలె దలపవలయు

గీ॥ మగఁడు పరదేశమరిగిన మంగళసూత్ర
మేగాని శృంగార శుభములుడిగి
యుత్తమాముల చేరువనలరి పాన్పు
నందు శయనించవల యు కులాంగనలకు ॥ 25 ॥

క॥ ఆయంబు కొలది తెలియక
సేయంగావలదు వ్యయము సీమంతినికిఁ
సేయంగవలయు నేనియు
నాయర్థమునందు పాదమైనను నొప్పఁగా ॥ 26 ॥

కే॥ పుట్టినింటనున్న ప్రొద్దుల ప్రియురాక
వినిన యపుడె తొంటివేషముడిగి
సఖులు దాను నెదురజనుదెంచి సీరాజ
నంబుఁజేయ నుత్సవంబు దనరు ॥ 27 ॥

క॥ పరదేశమునకు నాథుం
డరగిన తక్షణమె వార్తలరయుచు నయ్యె
వెరవున వ్రతములు దైవత
పరిచర్యలుజేయవలయు పతిమేల్కొరకుఁగా ॥ 28 ॥

సీ॥ కామినీమణికి మంగళసూత్రమే చాలు
శృంగారముల కెల్ల జలువుమాప

ధవళలోచనకు నైదవతనంబే చాలు
వైభవంబులకెల్ల నన్నెబెట్టె
నంబుజాస్యకుకుంకుమంబుబెట్టుటేరాజ
సంబులకెల్ల తేజంబెసంగ
సతికినాథుడు దృఢస్థితి నుండుటేచాలు
భాగ్యలక్ష్ములకెల్లఁ బ్రభగయొనర్ప

గీ॥ నెన్ని జన్మములందు జద్మేక్షణలకు
పతిహితంబుకంటె శోభనముకలదె
ఇహపరములిచ్చు హృదయేశు మహిమదెలియ
కధిపుతో వాదులాడంగ నర్హమగునె ॥ 29 ॥

సీ॥ పుష్పగంధికికల్ప భూజంబుపతిభక్తి
సుదతికిప్రియుపూజ శోభనంబు
ధవళలోచనకు చింతామణిపతిభక్తి
యువతికివిభుసేవ యిష్టసిద్ధి
క్షితిపద్మముఖికి సంజీవినిపతిభక్తి
నాథునిసేవజ న్మంపుఫలము
మానినీమణికి నిధానంబుపతిభక్తి
పరమైకముక్తికి పసిడిమూట
గీ॥ కావున మృగాక్షిపతిభక్తి కలిమిచేత
నమరగంధర్వ సిద్ధ విద్యాధరోర

గాంబుజాస్యలకరంటె నత్యంతమహిమ
నూర్జితైశ్వర్య శుభముల నుంచునెపుడు ॥ 30

సీ॥ మందెమేలమ్ము లైన మాటలాడగరాదు
నిక్కి మంచముమీద నెక్కరాదు
మగడు చెప్పక వీసమొగి వ్యయింపగరాదు
కోపించెనని మదిఁ గుందరాదు
సొమ్ము పెట్టడటంచు సొలసిపల్కగరాదు
సెలవు గైకొని కాని కలయరాదు
సంభోగములగాని చనువు చూపగరాదు
కులటతోన నుఃక్తి గూడరాదు

గీ॥ తెల్లవారిన పిదప నిద్రింపరాదు
కుడువరాదది పతికిమున్ను కూడుకూర
లన్యపురుషులతో హాస్యమాడరాదు
మరువుతో నొక్కనాడైన మానినులకు ॥ 31 ॥

క॥ నాలుకయే లక్ష్మియు
నాలుకయే బంధుజనులు నాలుకెమిత్రుల్
నాలుకయే శృంఖములగు
నాలుకయే జాప్రవేదనకు సేయనగున్ ॥ 32 ॥

ఉ॥ పసులను దాసిరీతిగ నుపాయముజెప్పను మంత్రిరీతిగా
ననువుగ రూపమందుగమలాలయ చొప్పున నోర్పునందు మే
దినివలె తల్లివైఖరి నుదీర్ణహితంబున వేశ్యగా రతిన్
గనపడినట్టి కాంతకులకాంత యొకింత నసంశయంబుగన్ ॥౩౩॥

ఉ॥ చిత్తమెఱింగి భర్తలకు సేవలుజేయుట ధర్మమమ్మలో
కోత్తర యత్తగారి కెదురుత్తర మెత్తకుమమ్మ యమ్మరో
యత్తకువంచినట్టితల యీయమ తొయ్యలులందు సంతయు
త్పత్తము రాలు మేలనగనుంటుట భూషణమమ్మ కోమలీ॥౩

క॥ ఋతుమతియై పుత్రార్థము
పతిగోరినభార్యయందు బ్రతికూలుండై
ఋతు విఫలత్వము జేసిన
సతినికెపో భ్రూణహత్య యగునం(దు బుధుల్ ॥ ౩౫॥

గీ॥ మేకకాలిరజము మేదిని గాడిద
కాలిరజము పొరకకట్టరజము
స్త్రీలకాలిరజము రాలినమేనుపై
సరగబోవు లచ్చి శత్రుకైన ॥ 36 ॥

సీ॥ కమనీయవిద్యదా కామధేనువుభంగి
కామితార్థంబులు కలుగజేయు

సజ్జనవిద్వాంస సంఘంబులోపల
మానుగాదన పెద్దమాన్యు జేయు
నెన్ని దేశంబుల కేగినసాయమై
తల్లిచందంబున తన్నుబోచు
బన్నుగాదనపుణ్య పాపంబులెరిగించు
సాధించునిహాపర సాధనంబు

గీ॥ నగ్నిగాలదు రాజుల కలవిగాదు
నీళ్లనానదు చోరులపాలుగాదు
అన్నదమ్ములపాళ్లకు నలవికాదు
చెలగివిద్యాధనమునకు చేటులేదు ॥ 37 ॥

క॥ శ్రీరాముడె జీవనమని
శ్రీరామునిమదినినిల్పి స్థిరమతినుండన్
శ్రీరాముని కృపగల్గును
శ్రీరాముడొయిచ్చు సకలశ్రేయఃపదముల్ ॥ 38 ॥

క॥ పరిపరి విధముల మనసును
తరుచుగబోనీక హరిని దలచుచునుండన్
కరిగాచిన హరిదయచే
సరిగాగార్యములు భువిని సాఫల్యమగున్ ॥ 39 ॥

క॥ కద్దనికద్దని చెప్పిన
పెద్దలమాటలనునమ్మి బాగుగమదిలో

శ్రద్ధతో రాముని దలచిన
సిద్ధించును సర్వమిలలో సంశయమేలా ॥ 40 ॥

సీ॥ అగ్నిసాక్షిగ చేకొన్న అతివనుండ
బంధుజనములు మిత్రులు పరిహాసించ
పరసతిని రతిదేలగా భావమందు
దలతురే మిముబోలిన ధన్యగుణులు ॥ 41 ॥

గీ॥ అధిక దుఃఖ రోగార్తునకౌషధంబు
సురుచిరంబుగ భార్యయే చూవెయంద్రు
నొసర భార్యాసమేతుఁడై యున్నవాని
కెంతఆపదలైయును యరుకపడవు ॥ 42 ॥

క॥ పరసతి గోరుట చేతను
పరఘమునకు లోపమమిత పాపంబగుటన్
తరగును నాయుర్యశములు మరి
దలవకు మెప్పుడునింక మాన్యవిచారా ॥ 43 ॥

క॥ అన్నా తగదది సీడగు
మన్ననకును లోపమగును మరివినుమన్నా
మెన్నో భంగులఁగీడగు
నెన్నుము పరసతుల మాత్రునిర్ణయబుద్ధిన్ ॥ 44

క॥ పరదారాగమనంబునఁ
బురుషున కాయువు నశించు పుణ్యము చెడు స
త్పురుషులు దూరుదు రెప్పుడు
పరమపదం బతనికరయ బహుదూరముగన్ ॥ 45 ॥

క॥ జూదము వేటయు పానము
కాదనక నతివ్రయంబు కాంతాసక్తిన్
వాదము పుల్లదనమును
ఖేదమునొందించు నిచట కీడగు మీదన్ ॥ 46 ॥

గీ॥ అధికదుఃఖరోగార్తున కౌషధంబు
సురుచిరంబుగ భార్యయే చూపెయండ్రు
నొసర భార్యాసమేతుఁడై యున్నవాని
కెంతటాపదలయ్యును వెరుకపడవు ॥ 49 ॥

సీ॥ భార్యలేకయొంటర్చు పండువు దండువు
కులకాంత పెట్టని కూడుగీడు
పత్నితోఁ బలుకని పలుకులు చిలుకులు
గృహిణిలేనికబంధ కేళిజాలి
జాయపాటింపని సరసము విరసము
ప్రాణేశ్వరికిగాని పాటుచేటు
దయితకైసేయని ప్రియములు భయములు
వల్లభ వెలియైన యిల్లుపొల్లు

గీ॥ పు ష్పకులకాంత సుద్దులే ప్రొద్దువినని
చెవులుగవులు వృథావేయు జెప్పనేల
యకట సతిలేని బ్రతుకేల యర్థమేల
వాహనములేల కరులేల వసుధయేల ॥ 50 ॥

క॥ ఒక్కఁడెజాలు సుపుత్రుఁడు
పెక్కఁగ గుణహీనులేమి ప్రియముజనింపన్
వక్కఁడెజాలును చంద్రుడు
చుక్కలు వేలున్నకాంతి సొగసగునెధరన్ ॥ 51 ॥

సంపూర్ణము.
మంగళము.

